Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143




ప్రచురణ : తిరుపతి | సంపుటి : 02 | సంచిక : 99 | అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు | బుధవారం 8 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3



## చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ!


- రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే
- దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం
- బంగాల్, అసోం, త్రిపురల్లో చొరబాటుదారులు పెరిగేందుకు కాంగ్రెస్ సహకారం
- బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్లను పంపించేస్తాం
- స్పష్టం చేసిన అమిత్ షా

2

## రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు

# ఎస్ఐపీబీ ఆమోదం

- క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా రాయలసీమ
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలి
- ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం - మిగతా 3లో

2

## రుషికొండ భవనాల వినియోగంపై

# సబ్ కమిటీ నివేదిక సిద్ధం



- సీఎం ఆదేశాల మేరకు తుది నిర్ణయం
- సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో రుషికొండ భవనాల వినియోగంపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ
- ప్యాలెస్‌ను ప్రజల సందర్శనతో పాటు, ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

విశాఖ రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను ఎలా ఉపయోగంలోకి తేవాలన్న అంశంపై మంత్రివర్గ ఉపసంఘం మరోసారి చర్చలు జరిపింది. రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ అధ్యయన తుది నివేదిక సిద్ధం చేసింది. సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ కార్యాలయంలో సబ్ కమిటీ 5వ సారి భేటీ అయింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా వీరాంజనేయస్వామి వర్చువల్‌గా భేటీకి హాజరయ్యారు. గత 4 భేటీల్లో తీసుకున్న - మిగతా 3లో



## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు

- తీవ్ర పరుష పదజాలంతో?!
- రేవంత్ రెడ్డికి కేరళ సీఎం విజయన్ కౌంటర్
- సీఎం హోదాలో అలా మాట్లాడొచ్చా అని విజయన్ ప్రశ్న

2

## బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు

- పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని రాజ్‌నాథ్ ఎద్దేవా
- రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్
- "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు

2



## జల సంరక్షణకు ప్రజల్లోనూ

# చైతన్యం కలిగించాలి

- 100 రోజుల స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం
- భవిష్యత్తు తరాల కోసం నీటిని కాపాడుకోవడం తప్పనిసరి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వంపై మంగళవారం కానూరులోని ఏపీఎస్ఐఆర్డీ భవన్ లో నిర్వహించిన వర్క్ షాపులో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నీరు ఎక్కడుంటే అక్కడ అభివద్ధి బాగుంటుంది. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడతాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన విధానం మెరుగవడానికి గోదావరి, కష్ణా, పెన్నా, వంశధార వంటి నదులే జీవనాధారం. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా దేశంలో - మిగతా 3లో



## స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు

- అవసరమైతే రద్దు చేస్తాం?
- స్లీపర్ బస్సులు రద్దు చేయాలని కేంద్రానికి లేఖ
- జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్‌గన్‌ల కోసం రూ.40 కోట్లు
- 300 కి.మీ దాటితే ఇద్దరు డ్రైవర్లు

3

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను తలలో 'పేలు' మాదిరిగా ఏరిపారేశారు



- మతువా, మైనారిటీలకు చెందిన ఓట్లను ఈసీ తొలగించింది
- సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడంతో 32 లక్షల పేర్లను తిరిగి జాబితాలో చేర్చింది
- బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ కీలక వ్యాఖ్యలు

2



## మతవిశ్వాసం న్యాయ సమీక్షకు అతీతం

- శబరిమలలో మహిళలపై ఆంక్షలను సమర్థించిన కేంద్రం
- శబరిమలలో రుతుస్రావం అయ్యే వయసు గల మహిళల ప్రవేశంపై ఆంక్షలను సమర్థించిన కేంద్ర ప్రభుత్వం
- ఈ మేరకు సుప్రీంకోర్టును తమ వైఖరిని వెల్లడించిన సర్కార్

2



## కేరళ, పుదుచ్చేరి, అసోంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర

- ప్రచారానికి చివరి రోజున కావడంతో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం
- కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఏప్రిల్ 9న జరగనున్న పోలింగ్
- మే 4న వెలువడనున్న ఎన్నికల ఫలితాలు
- ఏప్రిల్ 9న అసోంలో పోలింగ్ జరగనుండగా మొత్తం 126 స్థానాల్లో బరిలోకి దిగిన 722 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది

2

# నేడు శ్రీలక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కెనమాకులపల్లి పంచాయతీ పరిధిలోని కెనమాకులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవ కార్యక్రమం జరగనుంది. ఉదయం 11 గంటలకు రథోత్సవం ప్రారం భం కానుంది. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంగా ఉండడంతో వేలాది మంది భక్తులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రామస్థు లు తెలిపారు. ఈ ఉత్సవాల్లో చిన్న వయసులోనే భక్తులను ఆకట్టుకుంటున్న అశ్విత్ భరత్ వాజ్ కూడా పాల్గొననున్నాడు.

### నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ జిల్లా చైర్మన్‌గా
# శివ రాయల్ నియామకం



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** చిత్తూరు జిల్లా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్‌గా వి.కోట పట్టణానికి చెందిన శివ రాయల్‌ను ప్రభుత్వం నియమించింది. కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పాటు కాలుష్య నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు సమాచారం. మంగళగిరి సమీపంలోని ఐలాండ్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ఉదయన్,రాష్ట్ర చైర్మన్ అంబటి నవ కుమార్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జనతారాయ్, విరమణ పొందిన న్యాయమూర్తి నాగేశ్వరరావు, న్యాయ వాది రఘు, డైరెక్టర్లు రాకేష్, నాగయ్య సమక్షంలో శివరాయల్ నియామక పత్రాన్ని స్వీకరించాడు. ఈ సందర్భంగా శివ రాయల్ మాట్లాడుతూ... పంచభూతాలైన గాలి,నీరు,నేల,అగ్ని, ఆకాశం సంరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపాడు. అటవీ, పర్యావరణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్, పంచాయతీ శాఖలతో సమన్వయం కల్పించి ప్రకృతి పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నాడు. నీటి సంరక్షణలో సాగునీటి శాఖ, నేల సంరక్షణలో వ్యవసాయ శాఖ పాత్ర ముఖ్యమని వివరించాడు. అన్ని శాఖల సమన్వయంతోనే ప్రకృతి సంరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నాడు. ఈ పదవి దక్కేందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశాడు.

### దండి మార్చ్‌తో మాదకద్రవ్య
# రహిత సమాజం నిర్మాణం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** శ్రీకాళహస్తి పట్టణంలోని జడ్పీ బాలుర పాఠశాలలో వైబ్రెంట్ ఆఫ్ కలాం ఆధ్వర్యంలో మాదకద్రవ్య రహిత సమాజం కోసం దండి మార్చ్ 2.0 ను నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు విజయ్ కలాం, సీఐ ప్రకాష్ కుమార్, నాగరాజు, రూరల్ ఎస్సై వెంకటేష్, తోట్టంబేడు ఎస్సై బాలకృష్ణలు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తి కుటుంబానికి, సమాజానికి, తన స్వంత భవిష్యత్‌కి కూడా ఎంత ప్రమాదకరంగా మారుతారో వివరించారు. వీటి వలన కలిగే నష్టాలు విద్యార్థి దశనించే తెలుసుకునేలా మహాత్మా గాంధీ దండిమార్చ్ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఈ దండి మార్చ్ 2.0 కార్యక్రమాన్ని అభినందించారు. నో డ్రగ్స్ సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించి విజయ్ కలాంను సన్మానించారు.అనంతరం పోలీసులతో కలిసి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరావతి శాశ్వత రాజధాని శ్రీకాళహస్తిలో భారీ బైక్ ర్యాలీ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** శ్రీకాళహస్తి పార్లమెంట్‌లో అమరావతికి చట్టబద్ధత కల్పించే పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు 2026 ఆమోదం పొందడం పై శ్రీకాళహస్తిలో స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టేసాయి, కూటమి నేతలు సంబరాలు చేసుకుంటూ శ్రీకాళహస్తిలోని ఏపీ సీడ్స్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ లో ఏపీ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు–2026 ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమని అభివర్ణించారు. ఇది రాజధాని రైతులకు, అమరావతి దక్కిన విజయం.ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు.2015లో రాజధానికి శంకుస్థాపన 2025లో పునర్నిర్మాణం ప్రధాని మోదీ చేతుల మీదుగానే జరిగిందని. అందుకు కేంద్ర ప్రభుత్వంతోపాటు పూర్తిగా సహకరించారని వివరించారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.రాజధాని కోసం రైతుల చేసిన త్యాగం, చూపిన పట్టుదల మరువలేనివి అంటూ రైతులను ప్రశంసలు కురిపించారు. అమరావతి ఇక ఆంధ్రులకు ఏకైక ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాజధానిపై ఇక ఎలాంటి అనుమానాలకు, చర్చలకు తావు లేదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదుర్కొన్న చీకటి రోజులకు ఇది ముగింపు అని వివరించారు.ఏపీ ప్రగతికి ఈ నిర్ణయం కొత్త నాంది అని పేర్కొన్నారు. ఏపీకి గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని, దేశానికే అద్వితీయమైన భవిష్యత్ నగరంగా అమరావతి నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి సుస్థిరతతో నూతన శకం ప్రారంభమైందని . అమరావతి నగర నిర్మాణం దేశంలోనే అత్యంత అద్భుతమైన నవరంగా రూపుదిద్దుకోనందుని తెలియజేశారు. అమరావతి నిర్మాణానికి కృషి చేసిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆలయ పనుల పురోగతిపై సమీక్షించిన ఎమ్మెల్యే



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** పలమనేరు శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయ పునరుద్ధరణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మంగళవారం అధికారులు మరియు అర్చకులతో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ గోపుర పనులు ఎంతవరకు వచ్చాయని ఈవో రమణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రస్తుతమున్న శివాలయ గర్భగుడి పునర్నిర్మాణానికి చేపడుతున్న చర్యలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా అందిన నిధులను త్వరగా వినియోగించుకుని ఆలయ నిర్మాణ పనులు పూర్తిచేయాలని సూచించారు. అయితే ప్రధాన ఆలయంతో పాటు ఇతర ఆలయాల నిర్మాణానికి సరిపడా నిధులు లేవని ఇందుకు దాతల సహకారం అవసరం ఉంటుందని ఎమ్మెల్యే వారు వివరించారు. అయితే ప్రస్తుతానికి ప్రధాన ఆలయ పనులు పూర్తి చేయాలని భవిష్యత్తులో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇతర నిర్మాణాలను చేపడతామని ఆయన వారికి తెలియజేశారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఆధ్యాత్మికత ఉట్టిపడడమే గాక భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ పునర్ నిర్మాణం, నూతన ధ్వజ స్తంభము మరియు నంది మండపము, సుబ్రహ్మణ్య, కాలభైరవ, అయ్యప్ప ఆలయాల నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి ఆయన సూచించారు. వాటితో పాటు స్వామి వారి నివేదనకు పోటు, అలంకార మండపం, కోనేరు అనుసంధానంతో నూతన వాహనాల మండపం,భక్తుల సౌకర్యార్థం సేద తీరడానికి మరియు ప్రసాద వినియోగానికి షెడ్డు నిర్మాణం, ఈశన్య భాగంలో ఆర్చి ఉండే లా చూసుకోవాలన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని వారిని ఆదేశించారు. 12 ఏళ్లకో సారి జరగాల్సిన కుంభాభిషేకం 2003తో ఆగిందని ఇప్పటిదాకా ఆ కార్యక్రమం జరగలేదంటు అర్చకులు ఎమ్మెల్యేకు తెలుప గా ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది 2027 కు కుంభాభిషేకం జరిగేలా చూడాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రమణా రెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, అర్చకులు కుమార్ గురుకుల్, రాఘవేంద్ర, చంద్రమౌళిలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు మురళీ కృష్ణ, బాబు, రెడ్డెప్ప, వీరప్ప, మంజునాథ్, ఆది మరియు టీడీపీ పట్టణ అధ్యక్షులు ఆర్బీసీ కుట్టి తదితరులున్నారు.

### హజ్ కమిటీలో చోటు కల్పించడంపై
# మైనారిటీ సోదరుల హర్షం
### ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేస్తూ సన్మానం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** ఏపీ హజ్ కమిటీలో పలమనేరుకు చెందిన మౌలానా అబ్దుల్ అలీమ్ జూనెద్‌కు అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తూ పలమనేరు మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని నాగమంగళమునకు చెందిన మౌలానా అబ్దుల్ అలీమ్ జూనెద్ ను రాయలసీమ కేటగిరీలో సబ్ క్లాస్ – 3 కింద హజ్ కమిటీ సభ్యులుగా ప్రకటిస్తూ మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సెక్రటరీ సి.శ్రీధర్ నుంచి గత నెల 29న జీవో వెలువడింది. ఇందుకు తన పేరును సిఫారసు చేసిన ఎమ్మెల్యేను పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైనారిటీ సోదరులతో కలసి ఆయన కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. హజ్ కమిటీలో పలమనేరువాసికి చోటు కల్పించడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజా పీర్, ఖాజీ అబ్దుల్లా, మదీనా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ ఖదీర్, హజరత్ రహంతుల్లా లతో పాటు మార్కెట్ కమిటీ సభ్యులు నదీం తదితరులు ఉన్నారు.

### వి.కోట మండలంలో
# నాలుగు రోజుల పాటు ఎమ్మెల్యే పర్యటన



**వి.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 07:** వి.కోట మండలంలో బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజుల పాటు పలమనేరు నియోజకవర్గ శాసన సభ్యుడు అమరనాథరెడ్డి పర్యటించనున్నాడు. ఈ సందర్భంగా పంచాయ తీల వారీగా గ్రామాలను సందర్శించి ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించడంతో పాటు కొత్త పనులకు భూమి పూజలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నాడు. అదే విధంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. పర్యటనలో భాగంగా బుధవారం గోనుమాకులపల్లి పంచాయతీలో ఉదయం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 3 గంట లకు కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లిలో కార్యక్రమం జరుగుతుంది. 9వ తేదీ గురువారం నెర్నిపల్లి పంచాయతీలోని పైపల్లెలో ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభమై పంచా యతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటన కొనసాగుతుంది. అదే రోజు మధ్యాహ్నం బోడిగుట్లపల్లి పంచాయతీ కేంద్రంలో పర్యటన ఉంటుంది. 10వ తేదీ కుంబార్లపల్లె, బైరుపల్లె పంచాయతీ లలో, 11వ తేదీ శనివారం చింతమాకులపల్లె, బోయచిన్నానపల్లి పంచాయతీల పరిధిలో పర్యటన కొనసాగనుంది. ఈ కార్యక్రమాలకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మోటార్ సైకిల్ దొంగకు 3 నెలల జైలు శిక్ష



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఏప్రిల్ 07:** రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోటార్ సైకిల్ దొంగతనం కేసులో నిందితుడికి మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు జరిపి నిందితుడిని అరెస్ట్ చేసి కేసును నిరూపించారు. ఈ కేసులో నిందితుడు కలిశెట్టి సుబ్రమణ్యం అలియాజ్ మణి (45), అనంత రాజుపేట గ్రామానికి చెందినవాడు. గతంలో నమోదైన పలు దొంగతనం కేసులపై విచారణ చేపట్టిన రేణిగుంట పోలీసులు 2026 జనవరి 30న అతడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి మొత్తం 11 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి నిందితుడిని తిరుపతిలోని అదనపు న్యాయ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుపరచగా, పూర్తి విచారణ అనంతరం నేరం నిరూపితమైంది. దీంతో కోర్టు అతనికి మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఈ కేసులో కృషి చేసిన రేణిగుంట పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపీనాథ్ జన్మదినం సందర్భంగా
# అన్న కాంటీన్‌లో ఉచిత భోజన పంపిణీ




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** చిత్తూరుజిల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపీనాథ్ జన్మదినం సందర్భంగా కుప్పంలోని అన్న కాంటీన్‌లో పేదలకు ఉచిత భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా సుమారు ఐదు వందల మందికి భోజనం పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా తక్కువ ధరకు అందించే భోజనాన్ని ఈ సందర్భంగా పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు. గోపీనాథ్ తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనాన్ని స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నాయకులు ఆర్ ఆర్ రవి, కౌన్సిలర్లు సోము, జాకీర్ భాష, వేణు, మంజునాథ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యువ నాయకుడు హర్షధర్మతేజ్ కూడా పాల్గొని సేవా కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యాడు.

## కొత్తపల్లి మిట్ట వారపు సంత సూరి రెడ్డి కైవసం
# రికార్డు స్థాయిలో వేలం ధర




**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లి గ్రామ సచివాలయంలో ప్రత్యేక అధికారి, డిప్యూటీ ఎంపీడీవో నాగరత్నమ్మ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి జోష్ణ జిల్లాస్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈ వేలంపాటను ఏర్పాటు చేశారు. సర్కారు వారి వేలం పాటలో సుమారు 30 మంది పాల్గొన్నారు. ఈ వేలం పాటకు పాల్గొనడానికి ధరావత్తు పదివేల రూపాయలు చొప్పున చెల్లించారు . సర్కారు వారి పాటను దక్కించుకున్న వ్యక్తి మినహా చెల్లించిన వారికి డబ్బులను తిరిగి వారికే ఇచ్చేశారు. టిడిపి , వైసిపి ఇరువర్గాలు పోటాపోటీగా వారపు సంత వేలం పాటను పాడారు. మూడు లక్షల 80 వేల రూపాయలు సర్కారు వారి పాట నిర్ణయించారు. అత్యధికంగా 16 లక్షల 6 వేల 500 రూపాయలను యం. వెంకటేశులు అలియాస్ సూరి రెడ్డి దక్కించుకున్నారు. ఒక సంవత్సరానికి మాత్రమే ఈ వారపు సంత హక్కుదారుడికి వర్తిస్తాయి. గత ఏడాది ఈ సంత ను 9 లక్షల15 వేలుకు పాడగా అంతకు ముందు సంవత్సరం 5 లక్షల 30 వేలు మాత్రమే వేలం పాట పాడారు. వారపు సంత జరిగే సచివాలయం దగ్గర కార్వేటి నగరం సిఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ తన టీంతో పాటు వెదురుకుప్పం ఎస్సై నవీన్ బాబు, చిత్తూరు ఎస్టిఎఫ్ టీం టిడిపి వైకాపా మధ్య హోరాహోరీగా జరిగిన వేలం పాటకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.ఎన్నడు లేని విధంగా రికార్డ్ స్థాయిలో వారపు సంతకు ధర పలకడం ఎస్ఆర పురం మండలంలోని ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమంలో ఉడమలకుర్తి పంచాయతీ సెక్రెటరీ అమర్నాథ్ మెదవాడ పంచాయతీ కార్యదర్శి గురు ప్రసాద్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినోద్ డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ బుజ్జిబాబు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వేతన శ్రేణి సవరణపై
# మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** పంచాయతీ అభివృద్ధి అధికారి మూడవ శ్రేణి వేతన సవరణకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల రాష్ట్రవ్యాప్తంగా నియామకం పొందబోయే అభివృద్ధి అధికారులకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల సుమారు ఏడు వేల మందికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల, విభాగ, జిల్లా స్థాయిలో అధికారులకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా వెదురుకుప్పం మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. వేతన సవరణ నిర్ణయాన్ని పునర్విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# క్యూబాకు అండగా నిలబడదాం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:** శ్రీకాళహస్తి సామ్రాజ్యవాద అమెరికాదేశ ఆంక్షలతో ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొం టున్న క్యూబాకు ప్రజాస్వామ్యవాదు లంతా ఆర్థిక విరాళాలిచ్చి అండగా నిలవాలని సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ నిధి సేకరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో జోలిపట్టి ఆర్థిక విరాళాలు సేకరించారు. గంటలో వచ్చిన రూ.6,050మొత్తాన్ని క్యూబా సంఘీభావ సహాయ నిధికి పంపించారు. మణి మాట్లాడుతూ, అమెరికా ఆంక్షల కారణంగా గత మూడు నెలలు గా నిత్యావసర సరుకులు అందక క్యూబా ప్రజలు అల్లాడిపోతున్నారని వాపోయారు. ముఖ్యంగా చంటి బిడ్డలు పాలు దొరక్క గుక్క పట్టి ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనావిపత్తులో ప్రపంచానికి వైద్య సహకారాన్ని అందించిన క్యూబా నేడు ఆపదలో ఉంటే మానవతావాదులు మౌనంగా ఉండటం సరికాదన్నారు. మొన్న వెనుజులా, నిన్న ఇరాక్, నేడు క్యూబా. ఇలా చెప్పు కుంటూ పోతే ప్రపంచదేశాల్లోని మానవాళికి అమెరికా ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. అమెరికా సామ్రా జ్యవాదాన్ని ఎండగట్టకుంటే భవిష్యత్తు అంధకారమేనని స్పష్టం చేశారు. క్యూబా కు సాయంచేయదలచిన వారు సీపీఐ ఎం పీపుల్స్ రిలీఫ్ ఫండ్ ఎస్బిఐ అకౌంట్ నెంబర్ 62109192143, ఐఎఫ్ఎస్సి నెంబర్:ఎస్బిఐఎన్0020343కు విరాళాలు పంపాలని కోరారు. పెనగడం గురవయ్య, మూర్తి, రాధమ్మ, వెలివేంద్రం, గురునాథం, ఉస్మాన్ బాషా, అన్వర్‌బాషా, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

# స్లీపర్ బస్సుల్లోనే ఎక్కువ అగ్ని ప్రమాదాలు



ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాల నివారణకు ఇకపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాల కారణాలను విశ్లేషించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. చట్టాలను అడ్డం పెట్టుకుని తప్పులు చేసే ప్రైవేటు ట్రావెల్స్?పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా రవాణా బస్సుల్లో ప్రమాదాల నివారణపై హోంమంత్రి వంగలపూడి అనిత, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.రవాణా, పోలీస్, ఫైర్?సేఫ్టీ అధికారులతో సమావేశమై బస్సుల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు మార్గనిర్దేశం చేశారు. స్లీపర్ బస్సుల వల్లే ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో స్లీపర్ బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అవసరమైతే తప్పకుండా స్లీపర్ బస్సులను రద్దు చేస్తామని అన్నారు. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించామని, త్వరలో టెండర్లు పిలువనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**ఇతర రాష్ట్ర వాహనాలే ఎక్కువ**

కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చితే రాష్ట్రంలో టాక్సేషన్ ఎక్కువగా ఉందని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి అన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వాహనాలు ఎక్కువగా తిరుగుతున్నాయన్నారు. త్వరలో రాష్ట్రంలో తిరిగే బస్సుల్లో సీట్లపై విధించే పన్నును తగ్గించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 300 కిలోమీటర్ల పైనా నడిచే బస్సుల్లో ఇద్దరు డ్రైవర్లను తప్పక నియమించేలా చర్యలు ఉంటాయన్నారు. బస్సులు కచ్చితంగా నిర్ణీత సమయవేళలు పాటించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. బస్సులు సమయ పాలన పాటించకుండా అతివేగంగా వెళ్తే అలాంటి వాటిని నగర శివారులోని నిలిపివేసేలా చర్యలు చేపడతామన్నారు. కర్నూలు, మార్కాపురం, మారేడుమిల్లిలో ట్రావెల్స్? ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని మంత్రి రాం ప్రసాద్? రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

"ఇటీవల కాలంలో ప్రజా రవాణా వాహనాల్లో ప్రమాదాలు ఎక్కువయ్యాయి. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయో కారణాలను మొదట తెలుసుకొని అసంతరం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే స్లీపర్? బస్సులను రద్దు చేయాలని కేంద్రానికి లేఖ రాశాం. అవసరమైనప్పుడు వాటిని రద్దు చేస్తాం. అతివేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా జాతీయ రాష్ట్ర రహదారులపై స్పీడ్?గన్?లు ఏర్పాటు చేసేందుకు రూ.40 కోట్లు నిధులు కేటాయించాం. త్వరలో టెండర్లు పిలుస్తాం".
– మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ మంత్రి

ప్రైవేట్ ట్రావెల్స్ ప్రమాదాలు : గత నెల మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ఒక ప్రైవేట్? బస్సు లారీని ఢీకొని దగ్ధం అయిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంతో 14 మంది ప్రాణాలను కోల్పోయారు. అలాగే తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. సెల్ఫ్ మోటార్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ట్రావెల్స్ బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం నుంచి అందరూ క్షేమంగా బయటపడ్డారు. గత డిసెంబర్?లో చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రైవేట్? బస్సు అదుపుతప్పి కొండ అంచులో ఎత్తుగా ఉన్న ప్రాంతాన్ని ఢీకొట్టి రోడ్డు పక్కనున్న లోయ వైపు దూసుకువెళ్లింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది దుర్మరణం చెందారు. ఇలా ఎన్నో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వీటన్నిటి దృష్ట్యా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

# ఆగమ్యగోచరంగా ఆర్థిక భవిష్యత్తు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాగ్ వెల్లడించిన గణాంకాలు కేవలం అంకెలు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తుకు హెచ్చరికలు అని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదాయ వ్యయాల మధ్య సమతుల్యత పాటించడం లో విఫలమవడమే కాకుండా, దీర్ఘకాలిక ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం తాత్కాలిక అవసరాల కోసమే ప్రాధాన్యత ఇస్తోందని. తెచ్చిన అప్పుల్లో సింహభాగం అనుత్పాదక వ్యయానికే ఖర్చు చేస్తూ, సంపద సృష్టిని పూర్తిగా గాలికొదిలే యడం రాష్ట్ర ఆర్థిక పునాదులను బలహీనపరుస్తోందని అంటున్నారు. ఏ రాష్ట్రానికైనా ఆర్థిక స్థిరత్వం రావాలంటే తెచ్చిన అప్పులను ఆస్తుల కల్పన కోసం వినియోగించాలి. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే భవిష్యత్తులో కొత్త ఆదాయ వనరులు పుట్టుకొస్తాయి. కానీ ఏపీ ప్రభుత్వం తెచ్చిన అప్పుల్లో కేవలం 24 శాతం మాత్రమే ఇలాంటి అభివృద్ధి పనులకు వెచ్చిస్తోంది. మిగిలిన 75 శాతం పైగా నిధులు కేవలం పాత అప్పుల వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. దీనివల్ల రాష్ట్రం అప్పు తెచ్చి పాత అప్పు కట్టే ప్రమాదకరమైన డెట్ ట్రాప్ లో చిక్కుకుంటోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ లోపించడం వల్ల రెవెన్యూ లోటు గణనీయంగా పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య బాధ్యత , బడ్జెట్ నిర్వహణ చట్టం నిర్దేశించిన 2.7 శాతం లక్ష్యాన్ని దాటి రెవెన్యూ లోటు 3.75 శాతానికి చేరుకుంది. ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఆదాయాన్ని సమకూర్చుకోలేక నిరంతరం రుణాల వైపు మొగ్గు చూపుతోంది. గత రెండేళ్లలోనే సుమారు 3.20 లక్షల కోట్ల రూపాయల కొత్త అప్పులు చేయడం ద్వారా రాష్ట్రం గత ఐదేళ్ల అప్పుల రికార్డులను సమం చేసింది. ఇది ఖజానాపై మోయలేని భారాన్ని పెంచుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తన రోజువారీ ఖర్చుల కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న ఓవర్‌డ్రాఫ్ట్ మరియు వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులపైనే పూర్తిగా ఆధారపడుతోంది. 2024-25 సంవత్సరంలో కేవలం ఎనిమిది రోజులు తప్ప, మిగిలిన అన్ని రోజులు ప్రభుత్వం అడ్వాన్సుల ద్వారానే నిధులను సేకరించింది. ఏడాది కాలంలో సుమారు 1.72 లక్షల కోట్ల రూపాయలను ఈ రూపంలో తీసుకోవడం ఆర్థిక సంక్షోభ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇలా తీసుకున్న నిధులకు అదనంగా వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లించాల్సి రావడం వల్ల రాష్ట్రం అప్పుల చక్రబంధంలో చిక్కుకుంటోంది.సంపద సృష్టి విషయంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం రాబోయే తరాలపై మోయలేని భారాన్ని మోపుతోందని అంటున్నారు. సొంత పన్ను ఆదాయం పెంచుకునే దిశగా పారిశ్రామికీకరణ , వాణిజ్య అభివృద్ధిపై దృష్టి సారించకుండా, కేవలం అప్పుల మీద అప్పులు చేసుకుంటూ పోవడం ఆత్మాహుతి సదృశమే అవుతుంది. ద్రవ్యలోటు కేంద్రం విధించిన 4 శాతం పరిమితిని దాటి 5.1 శాతానికి చేరడం అంటే, రాష్ట్రం తన ఆర్థిక స్వయంప్రతిపత్తిని కోల్పోవడానికి సిద్ధపడటమేనని చెబుతున్నారు. ప్రభుత్వం కేవలం సంక్షేమ మంత్రాన్నే నమ్ము కోకుండా, సంపద సృష్టించే మార్గాల వైపు అడుగులు వేయాలి. ఆదాయం లేని ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్పకూలుస్తుందని.. అనుత్పాదక వ్యయాన్ని కఠినంగా తగ్గించుకుని, పెట్టుబడి వ్యయాన్ని పెంచినప్పుడే రాష్ట్రం గడ్డు పరిస్థితుల నుంచి గట్టెక్కుతుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

# రీ ఎంట్రీకి విజయసాయిరెడ్డి...



**నెల్లూరు :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక గందరగోళ పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా రాజధాని ప్రతిపాదన విషయంలో జగన్ చుట్టూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటివరకు ఆ పార్టీకి టిడిపి, జనసేన బలమైన ప్రత్యర్థులు గా ఉన్నారు. కానీ ఆ జాబితాలో ఇప్పుడు చాలా పార్టీలు వచ్చి చేరుతున్నాయి. చివరకు ఇప్పటివరకు స్నేహంగా వ్యవహరించిన గులాబీ పార్టీ సైతం రూటు మార్చుకున్నట్టు కనిపిస్తోంది. అమరావతి రాజధాని విషయంలో పక్కన ఉన్న తెలంగాణలో సైతం జగన్మోహన్ రెడ్డి పట్ల ప్రతికూలత వస్తోంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లు పై చర్చ జరిగిన సమయంలో కాంగ్రెస్ సభ్యురాలు రేణుకా చౌదరి మాటలు చూస్తే మాత్రం జగన్ పై వ్యతిరేకత ఎలా ఉందో అర్థమవుతుంది. మరోవైపు అది చాలదన్నట్టు జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదనను సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేసేవారు సైతం దిక్కుమాలిన సలహా అంటూ విరుచుకుపడుతున్నారు. మావిగన్ ప్రతిపాదన అనేది జగన్మోహన్ రెడ్డి సొంత నిర్ణయం అని సజ్జల లాంటి వారు మీడియా ముందుకు వచ్చి చెప్తున్నారు.అయితే ఇప్పటివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్మోహన్ రెడ్డి నిర్ణయం ఫైనల్ అన్నట్టు ఉండేది. జగన్ పై ఈగ వాలితే అంతా పడిపోయేవారు. కానీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చించే క్రమంలో జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకున్నాయి వివిధ పార్టీలు. కానీ కనీసం కౌంటర్ ఇవ్వలేకపోయారు ఆ పార్టీ నేతలు. నిండు రాజ్యసభలో జగన్మోహన్ రెడ్డి పై కాంగ్రెస్ ఎంపీలు విరుచుకుపడితే ఏం చేస్తున్నట్టు అని ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన ఎంపి విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఇదేనా మీ సమర్థత అంటూ ప్రశ్నించడం ప్రారంభించారు. ఇక్కడ విజయసాయిరెడ్డి రెండు రకాల లక్ష్యాలను నెరవేర్చుకున్నారు. ఒకటి తనలాంటి వాడు జగన్ వెంట లేకపోవడం లోటు అని సంకేతాలు పంపాడు. కేంద్ర రాజకీయాల్లో వైసీపీకి అత్యవసరంగా ఒక నేత అవసరం అని గుర్తు చేశారు.మరోవైపు కూటమికి వ్యతిరేకంగా ట్వీట్ చేశారు విజయసాయిరెడ్డి. అమరావతి రాజధాని కి చట్టబద్ధత కల్పించడం ఎంత ముఖ్యమో.. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయడం అంతే ముఖ్యం అని హెచ్చరిస్తూ స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు. కొత్త రాజధాని ప్రతిపాదన కంటే రైతుల సమస్యలపై వైసీపీ పోరాడితే బాగుంటుందని సూచనలు ఇచ్చారు. అయితే ఇప్పటికీ తాను కూటమికి వ్యతిరేకమని.. అవసరం అనుకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమని సంకేతాలు పంపగలరు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు విజయసాయిరెడ్డి. వ్యవసాయం చేసుకుంటానని చెప్పిన ఆయన తరువాతే ఎందుకో రాజకీయాలు మాట్లాడుతూ వచ్చారు. రాజకీయాలు చేయాలని ఉందని చెప్పుకొచ్చారు. బిజెపిలోకి వెళ్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ కూటమి నుంచి అభ్యంతరాలు రావడంతో ఆయన డిఫెన్స్ లో పడిపోయారు. అందుకే జగన్ ఒప్పుకుంటే తిరిగి వైసీపీలో చేరుతానని సంకేతాలు పంపుతున్నారు. కానీ జగన్ అందుకు ఒప్పుకుంటారో? లేదో? చూడాలి.

## లోకం మాధవి తీరు అంతంతే

**విజయనగరం :** నెలిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి పై టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెలిమర్ల స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. లోకం మాధవి జనసేనలో నే కాదు.. ఏపీలోని మహిళ ఎమ్మెల్యేల్లో అత్యంత ధనవంతుల్లో ఒకరు. ఆమె ఆస్తులు వందల కోట్లు ఉంటాయి. గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీ చేసిన లోకం మాధవి గెలుపొందారు. అయితే జనసేన ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్థానిక టీడీపీ నాయకత్వంతో ఆమెకు కుదరడం లేదు. అనేక విషయాల్లో లోకం మాధవికి, టీడీపీ స్థానిక నేతలకు మధ్య పొసగడం లేదు.లోకం మాధవి తమను పట్టించుకోవడం లేదని టీడీపీ నేతలు ఇప్పటికే పలు సార్లు తమ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టు పనులు, నామినేటెడ్ పోస్టుల విషయంలో టీడీపీ నేతలను పట్టించుకోవడం లేదన్నది వారి ప్రధాన ఆరోపణ. అలాగే సంక్షేమ పథకాలు, పనుల ప్రారంభోత్సవాల్లోనూ తమకు ఆహ్వానం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. తమకు ప్రాధాన్యం ఇవ్వకుండా లోకం మాధవి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, తాము గత ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడి గెలిపించిన సంగతిని మర్చిపోతే ఎలా అని ?డీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే భర్త వ్యవహార శైలి కూడా తమకు ఇబ్బందికరంగా మారిందని లోకం మాధవి చెప్పారు. లోకం మాధవి మాత్రం తనకు టీడీపీ నేతలు సహకరించడం లేదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వారు పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తునారని, అధికారులతో మాట్లాడుకుంటూ తనకు సమాచారం ఇవ్వకుండా పనులు చక్కబెట్టుకుంటున్నారని లోకం మాధవి ఆరోపి?తున్నారు. లోకం మాధవి హాజరయ్యే సమావేశాలకు నెలిమర్ల టీడీపీ నేతలు హాజరు కావడం లేదు. దీంతో నెలిమర్ల కూటమి పరా?టీల మధ్య విభేదాలు మరింత ముదిరినట్లయింది. ఇరు పార్టీల నాయకత్వం దీనిపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## రూ.39,436 కోట్ల ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. ఈ సమావేశానికి మంత్రులు నారాలోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, కందుల దుర్గేష్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ , సీఎస్ జి.సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టేట్ గ్రిడ్, సెంట్రల్ గ్రిడ్ కు కనెక్టు చేసేలా చూడాలని మంత్రి లోకేష్ సూచనలు చేశారు. దీనిపై స్పందించిన సీఎం సమీప భవిష్యత్తులో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. 16వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించిన పెట్టుబడులతో కలిపి రాష్ట్రంలో గడచిన 22 నెలల్లో ఇప్పటి వరకు 264 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా రూ.9.36 లక్షల కోట్ల పెట్టుబడులు, 9.60 లక్షల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు ద్వారా 538 ఎంఓయూలకు గానూ రూ.11.38 లక్షల పెట్టుబడులు, 13.95 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. మొత్తంగా 802 ప్రాజెక్టుల ద్వారా రూ.20.74 లక్షల కోట్ల పెట్టుబడులు, 23.55 లక్షల ఉద్యోగాల కల్పన జరుగనుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## జల సంరక్షణకు ప్రజల్లోనూ చైతన్యం కలిగించాలి

-మొదటిపేజీ తరువాయి

ముందు వరుసలో ఉండటానికి మనకు సమృద్ధిగా ఉన్న నీటి వనరులే కారణం. అలాంటి నీటిని సంరక్షించుకునే పెద్ద సవాల్ ఇప్పుడు మన ముందుంది. ఉపరితల జలాలను జాగ్రత్తగా కాపాడుకోవడం, రానురాను తగ్గుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి. భవిష్యత్తును సుందరంగా నిర్మించుకోవాలంటే ప్రతి నీటి చుక్క ఎంత విలువైందో తెలుసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమయ్యే నీటి సంరక్షణ చర్యలు, వథా అయ్యే నీటిని కాపాడుకునే చర్యలను వేగవంతం చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు మనం భరోసానిచ్చినట్లు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "100 రోజుల నీటి వినియోగ డ్రైవ్" అనే కార్యక్రమాన్ని ఈ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు చేపట్టింది. దీనిలో ప్రజల్లో చైతన్యం కలిగించి భూగర్భ జలాల పెంపుదల, నీటి వథాను అడ్డుకోవడం, నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం వంటి చర్యలను తీసుకుంది. ప్రకతిలో మన జీవనం.. జీవితం ముడిపడి ఉందనేది భారతీయ సంస్కతికి మూలం. ప్రకతిని కాపాడుకుంటే, ప్రకతి మనకు మంచి చేస్తుంది. జీవితాన్ని, ప్రకతిని సమతుల్యం చేసుకుంటేనే భవిష్యత్తు అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రకతి ఇచ్చిన నీటి వనరులను ఉపయోగించుకోవడంలో జాగ్రత్త వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ , కాలుష్య నియంత్రణమండలి ఛైర్మన్ డా.పి కష్ణయ్య, ఏపీ ఎస్ఐఆర్డీ కమిషనర్ ముత్యాల రాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రుషికొండ భవనాల
## వినియోగంపై సబ్ కమిటీ నివేదిక సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలపై చర్చించిన మంత్రులు, తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదికను సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి.

**సంస్థలకు అవకాశం:**

రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. సీఆర్ జెడ్ నిబంధనల ప్రకారం హిల్ టాప్ పైన 2400 చదరపు మీటర్లు, కొండ కింద మరో 2400 చదరపు మీటర్లు మొత్తంగా 4800 చదరపు మీటర్ల భూమి అందుబాటులో ఉన్నట్లు కమిటీ గుర్తించింది. అందుబాటులో ఉన్న భూమి ఆధారంగా ఏ రకంగా ముందుకు వెళ్లాలన్న దానిపై కమిటీ ఆలోచన చేసింది. ఈ భవనాల నిర్వహణకు తాజ్, ఎట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా ముందుకు వచ్చే సంస్థలకు కూడా అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేష్ తెలిపారు. 'రుషికొండ పైన ఉన్న భవనాలను ఏ విధంగా వినియోగించాలి, అదనంగా ఏఏ నిర్మాణాలు చేపట్టాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటాం. మొత్తం భవనాల వివరాలు, వాటిని ఎలా వినియోగిస్తే బాగుంటుంది అనే అంశాలపై నివేదిక ఇప్పటికే సిద్ధంగా ఉంది. దాని ప్రకారం ప్రజల సందర్శనానికి అందుబాటులో ఉంచడమా, ఆసక్తి చూపుతున్న పలు సంస్థలకు ఇవ్వడమా అనేది ఇంకా తేల్చాల్సి ఉంది.' –కందుల దుర్గేష్?, పర్యాటక శాఖ మంత్రి

## కుప్పం నియోజకవర్గంలో సంజీవని సేవలు విస్తరణకు పిలుపు

### ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం





**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**

రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రారంభించిన సంజీవని డిజిటల్ నర్వ్ కేంద్ర సేవలను గ్రామ స్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందని ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలోని అడవిబూదుగూరు గ్రామం లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ఈ సేవలను ప్రతి గ్రామానికి చేరవేయడం అత్యంత అవసరమన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలు పెద్ద సంఖ్యలో నమోదు చేసుకోవాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో ప్రజలు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. రక్త పరీక్షలు చేయించుకుని వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందాలని సూచించారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుప్పం మున్సిపాలిటీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 06:**

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అవసరమైన వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుధీర్, క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్, కో-క్లస్టర్ ఇంచార్జ్ శ్యాంసుందర్, యూనిట్ ఇంచార్జ్ ఆర్.ఆర్. రవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, బూత్ ఇంచార్జ్ లోకేష్, నాయకులు జాకీర్, గోపినాథ్, మంజునాథ్, వార్డు అధ్యక్షులు మంజునాథ్, శ్రీధర్, ప్రకాష్, బూత్ ఇంచార్జ్ విష్ణు, సుబ్బన్నతో పాటు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మా పాఠశాల స్థలాన్ని కాపాడండి సార్ : విద్యార్థులు

## చెల్లూరు పాఠశాల స్థలంపై కబ్జా ఆరోపణలు.. సేవ్ మై స్కూల్... సేవ్ మై గ్రౌండ్ నినాదాలతో విద్యార్థుల నిరసన, అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటూ డిమాండ్

**ఏర్పేడు,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఏప్రిల్ 07:**
ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల స్థలం కబ్జా జరుగుతోందని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు శతాబ్ద కాల చరిత్ర గల పాఠశాల మైదానాన్ని కొందరు వ్యక్తులు అక్రమ రిజిస్ట్రేషన్ ద్వారా తమదిగా ప్రకటిస్తూ గ్రామస్తులను బెదిరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో గ్రామంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు కలిసి సేవ్ మై స్కూల్... సేవ్ మై గ్రౌండ్ అంటూ నినాదాలతో నిరసన తెలియజేశారు. అధికారులను వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వే నంబర్ 23/1లో సుమారు 66 సెంట్ల విస్తీర్ణం గల ఈ భూమి బ్రిటీష్ కాలం నుంచే పాఠశాల స్థలంగా ఉపయోగంలో ఉందని తెలిపారు. 1966 నుంచి ఇదే సర్వే నంబర్‌లో ఇదే విస్తీర్ణం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందినదిగా రికార్డుల్లో నమోదై ఉందని వెల్లడించారు. పంచాయతీరాజ్ చట్టం రాకముందు క్రిస్టియన్ మిషనరీలు ఈ పాఠశాలను నిర్వహించారని, అనంతరం ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఇటీవల 2025 జూలై నెలలో కొందరు వ్యక్తులు రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ భూమిపై అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాత పత్రాలను ఆధారంగా చూపిస్తూ ఈ భూమిని తమదిగా ప్రకటించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇది పూర్తిగా






ప్రభుత్వ పాఠశాల భూమి అని, ఆన్‌లైన్ రికార్డుల్లో కూడా అదే స్పష్టంగా ఉందన్నారు. అయినా కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని భూమిపై హక్కులు చూపుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల మైదానానికి కంపౌండ్ వాల్ లేకపోవడంతో పందులు, ఆవులు స్వేచ్ఛగా సంచరిస్తూ విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. పిల్లలు ఆడుకునే స్థలం లేకపోవడం, మొక్కలు నాటే అవకాశం లేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. మేము మొక్కలు నాటితే కూడా వారు వచ్చి తొలగిస్తున్నారని, గొడవలు వద్దనే సహనంగా ఉన్నాం అన్నారు. కానీ ఇప్పుడు పాఠశాల స్థలమే పోతుందేమోనని భయపడుతున్నాం అని గ్రామస్తులు వాపోయారు. ఈ విషయాన్ని వెంటనే పరిశీలించి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిస్తే ఇది పాఠశాల భూమేనని తేలిపోతుందని వారు తెలిపారు. ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకుని అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి భూమిని పాఠశాలకు అప్పగించాలని కోరుతూ ప్రజాప్రతినిధులకు కూడా విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలని అభ్యర్థించారు. పాఠశాల భూమి రక్షణ కోసం గ్రామస్తులు ఐక్యంగా ముందుకు వచ్చారు. అధికారులు స్పందించకపోతే మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. శతాబ్ద కాల చరిత్ర కలిగిన పాఠశాల భూమిపై కబ్జా ఆరోపణలు వెలుగులోకి రావడం కలకలం రేపుతుండగా... అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది.

## శ్రీకాళహస్తిలో నూనె కర్మాగారం పై అధికారుల తనిఖీలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ నూనె కర్మాగారం పై మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ జగదీష్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్మాగారంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు వ్యాపారానికి సంబంధించిన కొన్ని కీలక పత్రాలు లేవని గుర్తించారు. తనిఖీల సమయంలో ఆహార నమూనాలను సేకరించి, వాటిని ప్రయోగశాలకు పంపినట్లు అధికారులు తెలిపారు. ల్యాబ్ పరీక్షల ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా పరిశుభ్రత విషయంలో లోపాలు ఉన్నందున వాటిని సరిచేసుకోవడానికి యజమానికి వారం రోజుల గడువు ఇచ్చినట్లు తెలిపారు. ఈ గడువులోపు అన్ని నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

## న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే నాధ్యేయం

### ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సత్తు అంకయ్య



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
శ్రీకాళహస్తి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయమని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సత్తు అంకయ్య అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆరంభాకంముని ప్రసాద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు సత్తు అంకయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడమే తన ధ్యేయమని తెలిపారు. న్యాయవాద హక్కుల పరిరక్షణ చట్టం కోసం, వెల్ఫేర్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్, డెత్ బెనిఫిట్స్, వాలంటరీ రిటైర్మెంట్ తదితర విషయాలపై విశ్లేషణాత్మకంగా పరిశీలించి తగు చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదులు సమైక్యంగా ఉండి సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తనని కలిసేందుకు ఎల్లప్పుడూ మీకు అందుబాటులోనే ఉంటానని తెలిపారు. సమస్యలు ఏమన్నా ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తనను అఖండ విజయంతో గెలిపించిన న్యాయవాదులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం అనంతరం శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆరంభాకం ముని ప్రసాద్, ఉపాధ్యక్షులు కాకి చిన్న అంకయ్య, మునిశేఖర్, దేవి, మీర్జావలి, రాజేష్ రాయల్, సీనియర్ న్యాయవాదులు బీవీ. చలమయ్య,పివి.వెంకటాచలపతి, కన్నలి ప్రభాకర్ రెడ్డి, భక్తవత్సల నాయుడు, లోకనాథ్ రెడ్డి, మాజీ ఏపీపీ వీర రాఘవరెడ్డి, పార్థసారథి, దుష్యంత్ బాబు,మహిళా న్యాయవాదులు భీమేశ్వరి, ప్రజ్ఞ శ్రీ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట తహసీల్దార్ గోపీనాథ్ బదిలీ



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
సులూరుపేట తహసిల్దార్‌గా పనిచేస్తున్న గోపీనాథ్‌నుబదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను చిలకూరు తహసీల్దార్ ఎఫ్‌ఎసిగా నియమించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పరిపాలన అవసరాల దృష్ట్యా ఈ బదిలీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గోపీనాథ్ చిల్లకూరు తహసీల్దార్గా మంగళవారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా సులూరుపేట నూతన తహసిల్దార్‌గా ఎవరిని నియమిస్తారన్న దానిపై స్థానికంగా ఉత్కంఠ నెలకొంది.

## నిత్యాన్నదానము పథకమునకు విరాళం



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకమునకు విరాళంగా అనంతపురం వాస్తవ్యులైన వెంకటప్ప, సుశీల దంపతులు రూ.20,000 శ్రీకాళహస్తీ శ్వరస్వామి వారి దేవస్థానం ఏపీఆర్ఓ రవి అందజేశారు. అనంతరం వీరికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి తీర్థ ప్రసాదాలుఅందజేశారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం పై దాడి అనాగరిక చర్య

### మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు



**శాంతిపురం,చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఏప్రిల్ 07:**
ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేయడం అనాగరిక చర్య అని మాజీ శాసనమండలి సభ్యులు,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధికారప్రతినిధి, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు ఖండించారు. మంగళవారం ఆయనమీడియాతో మాట్లాడుతూ... రాజధాని విషయంలో జగన్‌రెడ్డి వైఖరిని ప్రశ్నించినందుకు అల్లరిమూకలతో కలిసి మాజీ మంత్రులు మీడియా సంస్థపై దాడికి తెగబడటం అత్యంత దుర్మార్గమన్నా రు. ఇది వైసీపీ రాక్షస సంస్కృతికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత ఐదేళ్లపాలనలో జీవో 2430వంటి నిరంకుశ నిర్ణయాలతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేసిన జగన్,ఇప్పుడు ఏకంగా దాడులకు పాల్ప డటం సిగ్గుచేటని విమర్శించారు. తన సొంత మీడియాలో ఇతరులపై ఇష్టాను సారం ఆరోపణలు చేస్తూ,తమ వైఫల్యా లను ఎత్తిచూపితే దాడులు చేస్తారా అని నిలదీశారు.రాష్ట్రంలో వైసీపీపోకడలను, మూర్ఖత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజా కోర్టులో వారికి శిక్ష పడక తప్పదు అన్నారు. ఇలాంటి చర్యలు పత్రికాస్వేచ్ఛను హరించడమే నని విమర్శించారు. ఎదుటివారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక దాడులకు దిగడం వైసీపీ నైజమని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి రాక్షస కృత్యాలకు తావులేదని స్పష్టం చేశారు.

## నూకలపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్07:**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సమీపంలోని నూకలపాలెం వద్ద అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో నెల్లూరుకు చెందిన హరీష్ (27) అనే యువకుడు మృతి చెందాడు. అదే ప్రమా దంలో మరో యువకుడు ప్రభాస్ తీవ్రంగా గాయపడ్డాడు. నెల్లూరు వేదయపాలెం నుంచి బైక్‌పై సూళ్లూరుపేట వైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వెల్డింగ్ దుకాణాన్ని ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో హరీష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వెనుక కూర్చున్న ప్రభాస్ తీవ్ర గాయాలతో కుప్పకూలగా, స్థానికులు వెంటనే అత్యవసర వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## సీఎన్‌ఆర్ కళలు,శాస్త్ర కళాశాలలో ఉద్యోగ అవకాశాల ఎంపిక శిబిరం




**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఏప్రిల్ 07:**
అన్నమయ్య జిల్లా చెన్నైకు చెందిన ప్రముఖ సంస్థ ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలోని సీఎన్‌ఆర్ కళలు మరియు శాస్త్ర కళాశాలలో ఉద్యోగ అవకాశాల ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీకాం, బీబీఏ, బీఎస్సీ వృక్షశాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంస్థ ప్రతినిధులు నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో చెన్నైలోని టెలికాం సేవలకు సంబంధించిన విభాగంలో ఉద్యోగాల కోసం విద్యార్థులను పరిశీలించారు. మొత్తం 47 మంది విద్యార్థులు ఈ ఎంపికలో విజయవంతంగా ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజయ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. లావణ్యతో పాటు బోధనా సిబ్బంది పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## కొత్తపేట సచివాలయం సందర్శించిన క్లస్టర్ ఇంచార్జ్ – ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
కుప్పం మున్సిపాలిటీ 11వ క్లస్టర్ పరిధిలోని కొత్తపేట సచివాలయాన్ని 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, అప్పు, ముఖేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ పనితీరును పరిశీలించిన వారు,అక్కడికి వచ్చే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని, ప్రతి ఫిర్యాదును సమయానికి నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలు సమర్థవంతంగా జరిగేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ కృష్ణన్, మదన్, ఆర్ముగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## గోవిందన్ కన్నెగి కుటుంబానికి ఆర్థిక భరోసా



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలోని కనమ పచ్చార్లపల్లి గ్రామంలో గోవిందన్ కన్నెగి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.4 లక్షల 34 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ సహాయం ఉపశమనం కలిగించింది. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు కష్టకాలంలో అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి, అలాగే సహకరించిన నియోజకవర్గ, మండల, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం కేఎస్ఎస్ సభ్యుడు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, రెస్కో డైరెక్టర్ మురళి, యూనిట్, కో–యూనిట్ ఇంచార్జులు శివకుమార్, మునిరత్నం, మండల యువత అధ్యక్షుడు కనకరాజు, స్థానిక పార్టీ అధ్యక్షుడు బీరప్ప, బూత్ ఇంచార్జి వినోద్, మాజీ సర్పంచ్ దేవేంద్ర, స్థానిక సమన్వయ కమిటీ సభ్యులు వెంకటాచలం, తిమ్మప్ప, రమేష్, రామప్ప, రామస్వామి, గణపతి, రైతు మాజీ అధ్యక్షులు రాజా, శరవణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రభుత్వ సహాయంపై హర్షం వ్యక్తం చేస్తూ, అవసరమైన వారికి ఇలాంటి ఆర్థిక భరోసా కొనసాగాలని కోరుకున్నారు.

## సౌదీ నుంచి స్వగ్రామానికి సురేష్ మృతదేహం తరలింపు

### - కుటుంబానికి ప్రభుత్వం అండ

### ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 07:**
కుప్పం మండలం కొట్టాలూరు పంచాయతీ పరిధిలోని గుండ్లమడుగు గ్రామానికి చెందిన తోలప్ప కుమారుడు సురేష్ సౌదీ అరేబియాలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన విషాదాన్ని మిగిల్చింది. ఉపాధి కోసం గత 15 సంవత్సరాలుగా సౌదీ అరేబియాలో పనిచేస్తున్న సురేష్ మూడు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, జిల్లా యంత్రాంగం ద్వారా అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి, మూడు నెలల తర్వాత సురేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించే ఏర్పాట్లు చేసింది. మృతునికి భార్య సత్యం, ముగ్గురు పిల్లలు రోషి, తివేనేష్, హిమాన్ ఉన్నారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపింది. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర ఏపీఎస్‌ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం వారి కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ ఎంపీపీ సాంబశివం, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు చెక్కునత్తం మణి, శరవణ, మండల యువత అధ్యక్షుడు కనకరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చదవండి..
చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143